క్లుప్తంగా

ఘనంగా రేణుకాఎల్లమ్మ కల్యాణం



తుక్కాపూర్‌లో రేణుకా ఎల్లమ్మ కల్యాణం చేస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని తుక్కాపూర్‌లో కొలువైన రేణుకాఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కల్యాణం వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి, మొక్కలను చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ సత్తమ్మ, విశ్వపతి, నర్సింలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు



ఎల్‌ఓసీ అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: పట్టణానికి చెందిన సలావుద్దీన్, హత్నూర మండలంలోని గోవిందరాజుపల్లికి చెందిన ఫరీద్‌లతో పాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, మహ్మద్, శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన అడవి రాజుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బీఆర్‌ఎస్ నాయకుడు రవి శుక్రవారం కాళ్లకల్‌లో అందజేశారు.

సీహెచ్‌సీలో డాక్టర్ అందుబాటులో ఉండాలి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజల సౌకర్యం కోసం సీహెచ్‌సీలో రాత్రి పూట డాక్టర్లు విధులు నిర్వర్తించేలా చూడాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం కౌడిపల్లి సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ మనీష్, మండల వైద్యాధికారి శ్రీకాంత్‌తో ఆస్పత్రి సమస్యలపై చర్చించారు. కాగా సీహెచ్‌సీలో వైద్యులు లేకపోడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని రాత్రిపూట డాక్టర్లు లేకపోవడంతో సమస్యగా ఉందన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన



బొడ్మట్‌పల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భగంగా విద్యార్థులతో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మి, దీపిక ప్రతిజ్ఞ చేయించారు. సమయానికి పౌష్టికమైన ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యం శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పిచ్చయ్య, ఉపాధ్యాయులు రాజేశ్వర్, శివశంకర్, అర్చన, రాదిక, ఇందిర, రాణి తదితరులతో పాటూ విద్యార్థులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల్లో భాగంగా రూ.20లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులను సర్పంచ్ నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, ఎంపీటీసీ నంద్యాల బాల్‌రెడ్డి, వార్డు మెంబర్లు, రవీందర్, కిష్టయ్య, అక్కపల్లి బాపురెడ్డి, ఆకుల తిరుమలయ్య, బండ దేవరాజు, ఎల్లవ్వ, గ్రామస్తులు మహేందర్, పరశురాములు, రాములు, రాజయ్య, మల్లయ్య, భూధవ్వ, సతవ్వ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వరుడి కల్యాణం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి కల్యాణం శుక్రవారం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ఓడిబియ్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మీనారవీందర్ దంపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి

మెదక్ కలెక్టరేట్: పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు త్వరలో నిర్వహించనున్న సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కోరినట్లు ఆలయ వంశానుగ్రత ధర్మకర్త కంచి మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలను వారి స్వగృహాల్లో కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాల్వేర్, నాగరాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతోనే అవార్డులు



రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో..



చేగుంట(తూప్రాన్): అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు



కౌడిపల్లి(నర్సాపూర్): అవార్డు అందుకున్న సర్పంచ్, ఎంపీటీసీలు, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రభుత్వం చేపట్టిన పల్లెప్రగతితో పాటు పలు అభివృద్ధి పనులతోనే గ్రామాలకు అవార్డులు వచ్చాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి నేషనల్ పంచాయతీ అవార్డులు పొందిన సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. సందర్భంగా మండలంలోని భుజిరంపేట, రాయిలాపూర్, కూకుట్లపల్లి, పీర్యతండా, మనంతయపల్లి తండా, తిమ్మాపూర్, శేరితండా, కంచన్‌పల్లి, మర్రిచెట్టు తండా, పీర్లతండా, ముద్రాజ్‌పల్లి, నాగ్సాన్‌పల్లి, వెల్మకన్న గ్రామాలకు అవార్డుల రావడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు శుక్రవారం దీన్‌దయాల్, ఉపాధ్యాయ, పంచాయతీ పురస్కారాలను జెడ్పీటీసీ సౌందర్య అందజేశారు. అల్లాదుర్గం సర్పంచ్ అంజయ్య యాదవ్‌కు నాలుగు అవార్డులు, చిల్వెర సర్పంచ్ సీతకు మూడు అవార్డులతో పాటు ప్రతీ పంచాయతీకి అవార్డులను, సర్పంచ్, కార్యదర్శి, ఎంపీటీసీలకు అందజేశారు. కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యుడు కాశీనాథ్, వైస్ ఎంపీపీ స్వరూప, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ సయ్యద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): గ్రామ పంచాయతీల్లో ప్రతిభ కనబరచిన 14 గ్రామ పంచాయతీలకు శుక్రవారం ఎంపీపీ సరోజన అవార్డులను సర్పంచ్‌లను అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినీల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం నేషనల్ పంచాయతీ అవార్డులను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, ఎంపీపీ సిద్ధరాములు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అమరసేనారెడ్డి, అనూష, రజిత, సునీత, నరసవ్వ, బాల్‌నరసవ్వ, కవిత, ప్రీతి, అరుణ్, అనిల్ కుమార్, కృష్ణవేణి, ఎంపీటీసీలు బాల్ రెడ్డి, సురేష్, కోఆప్షన్ గౌస్, సెక్రెటరీలు అరిఫ్ హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, నరసింహారెడ్డి, నర్సింలు, ప్రేమ, నాగలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు వివిధ అంశాల్లో దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ పేరున ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో 9 గ్రామ పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పురస్కారాలను ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఎంపీడీఓ ఆనందమేరీ చేతుల మీదుగా అందజేసారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీ సీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని 20 జీపీలకు 9 విభాగాల్లో అవార్డులను వచ్చాయని ఎంపీపీ భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ మాధవి అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, ఎంపీటీసీలను సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయ్‌శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీఓ రఫీక్ ఉన్నిసా సన్మానించారు.



వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో..



శివ్వంపేట(నర్సాపూర్): అవార్డులతో సర్పంచ్‌లు

కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు 17 పంచాయతీలకు అవార్డులు వచ్చాయి. దీంతో ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి సన్మానించారు. ఎంపీపీ హరికృష్ణ ఉన్నారు.

మెదక్ రూరల్: మెదక్, హవేళిఘనాపూర్ మండలాల్లోని ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ఎంపీపీ యమున అవార్డులను అందజేశారు. మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఎంపీడీఓలు శ్రీరామ్, శ్రీరాములు, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో రాజ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లకు ఎంపీపీ చందన అవార్డులు అందజేశారు. ఎంపీడీఓ జగదీశ్వర చారి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సర్పంచ్, కార్యదర్శిలను సత్కరించారు. ఈ నెల 26న మాసాయిపేటలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.



పెద్దశంకరంపేట(మెదక్): సర్పంచ్‌లకు అవార్డులు అందిస్తున్న ఎంపీపీ



చిన్నశంకరంపేట(మెదక్): సర్పంచ్, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో..



పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో..



మెదక్ రూరల్: మెదక్ ఎంపీడీఓ కార్యాలయంలో..



నిజాంపేటలో ..

కనుల పండువగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠ

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చాకరిమెట్లలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. దాత దశరథ్‌రెడ్డి ఆలయ నిర్మాణం చేపట్టగా, ప్రతిష్ఠ మహోత్సవం వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో చేపట్టారు. యంత్ర ప్రతిష్ఠ, హోమం, మహాపూజ, మహాబలి ప్రధానం, పూర్ణాహుతి, మహామంత్రపుష్పం, ధ్వజస్తంభం ఏర్పాటుతో పాటు సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి నుంచి 30 వరకు శ్రీరామతారక మూల మంత్ర హోమం జరుగుతుందని ఆలయ ఫౌండర్, చైర్మన్ అంజనేయశర్మ, ఆలయ ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రభుశర్మ, రాధకిషన్ శర్మ, దేవిశ్రీ, సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ, గ్రామస్తులు, భక్తులు ఉన్నారు.

ప్రతిష్ఠలో చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ పూజ మహోత్సవంలో రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్



మాధవానందసరస్వతీతో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటర్రామిరెడ్డి, సర్పంచ్ బాలమణి, ఎంపీటీసీ దశరథ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సింగాయిపల్లి గోపి, బీఆర్‌ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, నారయణరావు, దర్శన్‌రావు, నర్సింగరావు, వెంకట్‌రావు, హర్షనాయక్, వీరస్వామి, పాపయ్యచారి తదితరులు ఉన్నారు.

'కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి'

బీజేపీ నాయకులు

రామాయంపేట(మెదక్): ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శిలు దిలీప్, కుమార్, నరేందర్, స్వామి, కిషన్, మోర్చా అధ్యక్షుడు సిద్ధరాములు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ వ్యవహారంలో అసలైన నిందితులను అరెస్ట్ చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బాధిత నిరుద్యోగులకు రూ. లక్ష చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నేడు బండి సంజయ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఉప సర్పంచ్‌లకు అవమానం

నర్సాపూర్‌రూరల్: తెలంగాణ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లను తీవ్రంగా అవమానిస్తుందని నర్సాపూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన నర్సాపూర్‌లో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డుల అందజేతలో భాగంగా ఉప సర్పంచ్‌లకు ఆహ్వానించకుండానే అవార్డులు అందజేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.

సన్మానం



రమణగౌడ్‌ని సన్మానిస్తున్న గౌడ నేతలు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గూడూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్‌కి జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడంపై మండల గౌడ సంఘం నేతలు శుక్రవారం సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, అనూష, గౌడ నేతలు మహేశ్‌గౌడ్, పోచగౌడ్, నటరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాంచెందర్‌గౌడ్ తదితరులు రమణగౌడ్‌ని సన్మానించారు.

బోధకాలు నివారణపై సర్వే

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామంలో శుక్రవారం రంగంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బోధకాలు నివారణపై ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ ప్రత్యేకాధికారి మల్లికార్జున్, సీహెచ్‌ఓ సుదర్శన్, సర్పంచ్ సంతోష, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. డివిజన్ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. గ్రామంలో 300 రక్త నమూనాలను సేకరించామన్నారు.

టీబీపై అవగాహన ర్యాలీ

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం టీబీ డే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ నుంచి రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మండలంలోని సూరారం, కొర్విపల్లి, చందాపూర్, జంగరాయి, గవ్వలపల్లి, మడూర్ గ్రామాల్లో టీబీ డే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో వైద్యసిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో మండల వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమేశ్, మార్త, ఏసుమణి, ఏఎన్‌ఎం శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల వైద్యాధికారి వికాస్ ఆధ్వర్యంలో పేట పీహెచ్‌సీ సిబ్బంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎవరికైనా టీబీ వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవాలని వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది శ్రీహర్ష, శ్రీదేవి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

టేక్మాల్(మెదక్): క్షయవ్యాధిపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ శాలిని తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం టేక్మాల్‌లో డాక్టర్ శాలిని ఆధ్వర్యంలో క్షయవ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇందులో హెచ్‌ఈఓ సుగుణాకర్, ఏఎన్‌ఎంలు భూదేవి, దుర్గ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అనుమతి లేని పనులను అడ్డుకోవాలి

పట్టాదారుల ఆవేదన

శివ్వంపేట(నర్సాపూర్): మా పట్టా భూమిని అభివృద్ధి కోసం పలువురు వ్యక్తులకు అగ్రిమెంట్ చేయగా, ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోకుండా పనులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టాదారులు దొంతిరెడ్డి విమల కరుణాకర్‌రెడ్డి దంపతులు శుక్రవారం ఆరోపించారు. శివ్వంపేటలో విలేకర్ల సమావేశంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ.. మండలంలోని సికింద్లాపూర్ గ్రామ పరిధిలో సర్వే నంబర్లు 28, 29, 30, 31లో 57 ఎకరాల 23 గుంటల పట్టా భూమి ఉందన్నారు. ఈ భూమిని రెండేళ్ల క్రితం ఇస్తా హోమ్ డెవలప్‌మెంట్ వారికి విల్లాల ఏర్పాటుకు అగ్రిమెంట్ చేసి అమెరికాకు వెళ్లామన్నారు. నెల రోజుల క్రితం ఇండియాకు వచ్చాక చూస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ శాఖల నుంచి అనుమతులు తీసుకోకుండా రెండు వేల మామిడి చెట్లు తొలగించి, పలు కట్టడాలు కట్టారన్నారు. ఈ విషయంపై శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి, రెవెన్యూ, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఇస్తా హోమ్ డెవలప్‌మెంట్ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఫిర్యాదు పత్రాలు చూపుతున్న పట్టాదారులు

అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న సంజీవ్

కౌడిపల్లి(నర్సాపూర్): అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కౌడిపల్లికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేడ్కర్, బాబు జగ్‌జీవన్‌రాం జయంతి వేడుకలను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని చెప్పారు. ప్రతీ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపల్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు కౌడిపల్లి, నర్సాపూర్ మండల అధ్యక్షులు శివ, యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.

త్వరగా భవన నిర్మాణం పూర్తి చేయాలి

తూప్రాన్: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులను గడా ముత్యంరెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారులు మాట్లాడుతూ.. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువాలన్నారు. రూ.11 కోట్ల నిధులతో భవన నిర్మాణం పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

మహిళలకు వడ్డీ పత్రాల పంపిణీ



వడ్డీ మంజూరు పత్రాలను అందిస్తున్న జెడ్పీటీసీ మేఘమాల

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వరిగంతం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల గ్రూపులకు శుక్రవారం జెడ్పీటీసీ మేఘమాల పావలా వడ్డీ మంజూరు పత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల సమయంలో స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, ఐకేపీ సుశీల, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ దళితులను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోండి

మెదక్‌జోన్: వికారాబాద్ జిల్లాలో ఒక అగ్రవర్ణ కులానికి చెందిన సర్పంచ్, దళితులను ఆలయంలోకి రావద్దంటూ తాళం వేసి దళితులను కించపర్చిన అతనిపై చట్టప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

◆ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కౌడిపల్లి(నర్సాపూర్): ఐకేపీ సెర్ప్ ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు పెంచడంతో శుక్రవారం మండల కార్యాలయం వద్ద ఐకేపీ అధికారులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్, ఏపీఎం నగమేశ్వర్, సీసీలు నాగరాజు, నర్సింలు, దత్తు పాల్గొన్నారు.

◆ నేడు జిల్లాలో ప్రవేశించనున్న జన చైతన్యయాత్ర

రామాయంపేట(మెదక్): కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్యయాత్ర శనివారం జిల్లాలో ప్రవేశిస్తుందని పార్టీ జిల్లా నాయకురాలు బాలమణి శుక్రవారం అన్నారు. ఈ యాత్రలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు విజయ రాఘవన్, బృందం సభ్యులు జాన్‌వెస్లీ, కార్యవర్గ సభ్యులు రామయ్య, రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతారని ఆమె పేర్కొన్నారు.

◆ నార్సింగ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా స్వామి



రామాయంపేట (మెదక్): నార్సింగి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్‌రెడ్డితోపాటు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, దుబ్బాక అసెంబ్లీ అధ్యక్షుడు సాయి, పార్టీ మండలాధ్యక్షుడు గోవర్ధన్, గణేశ్‌కు స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

◆ సమ్మె నోటీస్ అందజేత

చిన్నశంకరంపేట(మెదక్): వీఓఏల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 25 నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు మండల మహిళ సమైఖ్య ఏపీఎంకు వీఓఏల సంఘం నాయకులు శుక్రవారం సమ్మె నోటీస్‌ను అందించారు. కార్యక్రమంలో వీఓఏలు స్వప్న, మాధవి, శేఖర్, చైతన్య, యాదగిరి, సుజాత, బాలమణి, మంజుల, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

◆ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

నర్సాపూర్‌రూరల్: పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు సకాలంలో ఇవ్వాలని బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు కుమార్ అన్నారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో కార్మికుల కనీస వేతనం ఇవ్వాలని ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల యువ మోర్చా అధ్యక్షులు అనిల్, బీజేపీ నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నాగేష్‌గౌడ్, మండల యువ మోర్చా కోశాధికారి వేణుగౌడ్, యువ మోర్చా కార్యకర్తలు లక్ష్మణ్, మనీగౌడ్, ఎస్సీ మోర్చా కార్యకర్త కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

◆ చేసిన సేవలే గుర్తింపు నిస్తాయి

పాపన్నపేట(మెదక్): పదవీ కాలంలో చేసిన సేవలే అధికారికి గుర్తింపు తెస్తాయని ఎంపీపీ చందన అన్నారు. బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఎంగా శ్వేతను ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జగన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

సర్వసభ్య సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నిర్దేశించిన పనులు సమన్వయంతో పనిచేస్తూ, పూర్తిచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన శివ్వంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినప్పటికీ బిల్లులు మంజూరు కావడం లేదని పెద్దగొట్టిముక్ల సర్పంచ్ చంద్రకళ ఆరోపించారు. అప్పులు చేసి పనులు చేసినప్పటికి సకాలంలో డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు సర్పంచ్‌లు అన్నారు. బిక్యా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు తండాలకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని సర్పంచ్ సుమలత సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మన ఊరు–మన బడి ద్వారా వసతుల కల్పన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, మండలస్థాయి కోఆప్షన్ మెంబర్ లాయక్, మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ తిరుపతిరెడ్డి, ఎంఈఓ బుచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

పోషణమాసం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రదర్శనను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వసువతి, తదితరులు ఉన్నారు.